**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 30.03.2026** **సమయం : 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రాల్లో వాణిజ్య LPG పంపిణీ సమానంగా హేతుబద్ధంగా జరిగేలా పర్యవేక్షించేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు ఒక త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశాయి.
2. వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తం చేసే విషయమై లోక్ సభ ఈ రోజు చారచిస్తోంది. కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సాధారణ పరిపాలనా బిల్లును ఈ రోజు రాజ్య సభ చర్చకు చేపట్టింది.
3. దేశంలో 99.92 శాతం గ్రామాలకు అయిదు కిలోమీటర్ల కంటే తక్కువ దూరంలో బ్యాంకింగ్ సంస్థలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఈ రోజు తెలియచేసింది.
4. ఐపిఎల్ క్రికెట్ లో ఈ రోజు చెన్నై సూపర్ కింగ్స్ రాజస్థాన్ రాయల్స్ తో తలపడుతుంది.

..........................................

**INDIA – LPG**:

చమురు మార్కెటింగ్ కంపెనీలు రాష్ట్రాలవారీగా వాణిజ్య ఎల్‌పిజి పంపిణీని హేతుబద్ధంగా 04సమానంగా పర్యవేక్షించేందుకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల స్థాయిలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాయని పెట్రోలియం 04సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా దేశంలో దిగుమతి చేసుకునే ఎల్‌పిజి లభ్యతపై

ప్రభావం పడిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం తన మొత్తం ఎల్‌పిజి వినియోగంలో సుమారు 60 శాతాన్ని దిగుమతి చేసుకుంటోందని, అందులో దాదాపు 90 శాతం హార్ముజ్ జలసంధి గుండానే రవాణా అవుతుందని మంత్రి వివరించారు. ఈ క్రమంలో ఎల్‌పిజి సరఫరాలో స్థిరత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక ముందస్తు చర్యలు చేపట్టిందని, వీటిలో దేశీయ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వడం, దిగుమతి వనరులను విస్తరించడం, నిల్వలను సమర్థవంతంగా నిర్వహించడం 04స్థానిక కొరతలను తీర్చడానికి అంతర-ప్రాంతీయ కేటాయింపులు చేయడం వంటివి ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును అదనంగా 20 శాతం పెంచిందని, దీనితో మొత్తం కేటాయింపు సంక్షోభానికి ముందున్న స్థాయిలో 70 శాతానికి చేరుకుందని మంత్రి వెల్లడించారు.

..........NSD

**PM-ASSAM**:

ఈ మధ్యాహ్నం 'మేరా బూత్, సబ్సే మజ్బూత్ సంవాద్' కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి 04బిజెపి అగ్రనేత నరేంద్ర మోదీ అసోం పార్టీ కార్యకర్తలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, అసోంలో ప్రజల మనోభావాలు స్పష్టంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రజలు ఎన్డీయే (NDA) కూటమికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ రికార్డు స్థాయి విజయాన్ని సాధించేలా కార్యకర్తలు రాత్రింబవళ్లు శ్రమించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. అసోంలో పోలింగ్ ఏప్రిల్ 9వ తేదీన ఒకే దశలో నిర్వహించబడుతుంది.

..........NSD

**LS-NAXALISM DEBATE**:

దేశాన్ని వామపక్ష తీవ్రవాదం నుండి విముక్తి చేసేందుకు చేపట్టిన ప్రయత్నాలపై లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఈ చర్చను ప్రారంభిస్తూ శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, దేశాన్ని నక్సలిజం నుండి విముక్తి చేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం, పారామిలటరీ దళాలు 04పోలీసు బలగాలు చేస్తున్న కృషిని కొనియాడారు. దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదంతో పోరాడి

ప్రాణత్యాగం చేసిన భద్రతా సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని, దీనివల్ల పేదలు 04గిరిజనులు ఆయుధాలు పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఒకప్పుడు గిరిజనులు దోపిడీకి గురై నక్సలిజం కోరల్లోకి నెట్టబడ్డారని, అయితే నేడు పరిస్థితి మారిందని ఆయన పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఒక గిరిజన మహిళ దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన రాష్ట్రపతి పదవిని అధిష్టించారని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం గిరిజనులు, పేదలు 04అణగారిన వర్గాల నమ్మకాన్ని తిరిగి గెలుచుకుందని, ప్రభుత్వం వారిని శక్తివంతం చేస్తోందని, తద్వారా 'రెడ్ కారిడార్' ఇప్పుడు 'గ్రోత్ కారిడార్'గా మారుతోందని షిండే అన్నారు. ఒకప్పుడు దేశంలోని 200 జిల్లాలకు విస్తరించిన వామపక్ష తీవ్రవాదం, ఇప్పుడు కేవలం మూడు జిల్లాలకు మాత్రమే పరిమితమైందని ఆయన స్పష్టం చేశారు.

.........NSD

**FUR REV EVE. RS - CAPF BILL**:

కేంద్ర సాయుధ పోలీసు బలగాల (జనరల్ అడ్మినిస్ట్రేషన్) బిల్లు, 2026ను రాజ్యసభ ఈరోజు పరిశీలన 04ఆమోదం కోసం చేపట్టింది. ఈ బిల్లు కేంద్ర సాయుధ పోలీసు బలగాలలోని (CAPF) గ్రూప్-ఏ జనరల్ డ్యూటీ అధికారులు 04ఇతర అధికారుల నియామకం, సేవా నిబంధనలను నియంత్రించే సాధారణ నియమాలను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ బిల్లులోని నిబంధనల ప్రకారం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ర్యాంకులోని మొత్తం పోస్టులలో 50 శాతం, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ర్యాంకులో కనీసం 67 శాతం పోస్టులు, అలాగే స్పెషల్ డైరెక్టర్ జనరల్ 04డైరెక్టర్ జనరల్ ర్యాంకులోని అన్ని పోస్టులను భారత పోలీసు సర్వీస్ (IPS) అధికారుల ద్వారా డిప్యుటేషన్‌పై భర్తీ చేయాల్సి ఉంటుంది.

చర్చను ప్రారంభిస్తూ తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మహ్మద్ నదీముల్ హక్ ఈ చట్టాన్ని వ్యతిరేకించారు, ఇది పరిపాలనా సంస్కరణ కాదని 04తీవ్రమైన రాజ్యాంగపరమైన ఆందోళనలను కలిగిస్తుందని, సమాఖ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని ఆయన అన్నారు.

డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ కూడా బిల్లును వ్యతిరేకించారు.

.........NSD

**AP-MAOISTS SURRENDER**:

ఆంధ్రప్రదేశ్ లో సీనియర్ మావోయిస్ట్ నాయకుడు సి. నారాయణరావుతో సహా తొమ్మిది మంది మావోయిస్టులు ఈరోజు ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదం (LWE) దాదాపు పూర్తిగా అంతరించిపోయిందనడానికి ఈ లొంగుబాట్లే నిదర్శనమని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతి సమాజంలో చేరాలని మావోయిస్టులకు చేసిన విజ్ఞప్తుల నేపథ్యంలోనే ఈ తాజా లొంగుబాటు జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో క్రియాశీలక మావోయిస్టు కేడర్ ఉనికి లేదని అధికారులు స్పష్టం చేశారు.

.........NSD

**LS-BANKING**:

దేశంలోని 99.92 శాతం గ్రామాల్లో ఐదు కిలోమీటర్ల పరిధిలోనే బ్యాంకింగ్ అవుట్‌లెట్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ఈరోజు వెల్లడించింది. లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ, దాద్రా నగర్ హవేలీ వంటి కేంద్రపాలిత ప్రాంతాల్లోని 100 శాతం గ్రామాలు కూడా బ్యాంకింగ్ సౌకర్యాల పరిధిలోకి వచ్చాయని తెలిపారు. దేశంలోని అన్ని నివాస ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల లోపే బ్యాంకింగ్ సేవలు అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అయితే, బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల విస్తరణకు కనెక్టివిటీ లేకపోవడం, సరైన భవనాలు అందుబాటులో ఉండకపోవడం వంటివి ప్రధాన అడ్డంకులుగా ఉన్నాయని మంత్రి వివరించారు.

.........NSD

**FUR. REV. CENSUS 2027**:

వచ్చే నెల 1వ తేదీ నుంచి 'జనగణన 2027' ప్రారంభం కానుంది. ఇది వరుసక్రమంలో 16వ జనాభా గణన కాగా, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 8వది. ఈ రోజు న్యూఢిల్లీలో మీడియాను

ఉద్దేశించి ప్రసంగించిన భారత రిజిస్ట్రార్ జనరల్  04సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్, జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో గృహాల జాబితా (Houselisting)  04స్వయం గణన (Self-Enumeration) ప్రక్రియలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 31 మధ్య 15 రోజుల పాటు స్వయం గణన సౌకర్యం అందుబాటులో ఉంటుందని, దీని కాలపట్టిక రాష్ట్రాలు 04కేంద్రపాలిత ప్రాంతాలను బట్టి మారుతుందని కమిషనర్ వివరించారు. ప్రతి రాష్ట్రం 04కేంద్రపాలిత ప్రాంతం స్వయం గణనను పూర్తి చేసిన తర్వాత, సెప్టెంబర్ 30 వరకు 30 రోజుల పాటు గృహాల జాబితా రూపకల్పన కార్యకలాపాలు జరుగుతాయని ఆయన చెప్పారు. స్వయం గణన పోర్టల్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందని, మొదటి దశకు సంబంధించిన ప్రశ్నలు ఇప్పటికే నోటిఫై చేయబడ్డాయని, రెండో దశ ప్రశ్నలు త్వరలో ప్రచురించబడతాయని ఆయన తెలిపారు. జనాభా గణనలో భాగంగా రెండో దశలో కుల గణన (Caste Enumeration) చేపడతామని నారాయణ్ ప్రత్యేకంగా పేర్కొన్నారు.

..........NSD

## ASIAN BOXING CHAMPIONSHIPS 2026

ఆసియన్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో ఆసియన్ గేమ్స్ కాంస్య పతాక విజేత ప్రీతి పవార్, దీపక్ తో కలిసి విభిన్నమైన విజయాలను నమోదు చేశారు. మహిళల 54 కేజీల విభాగంలో, kazakhstanకు చెందిన elina bazarova పై 5-0 పోయింట్ల సాధించి అద్భుతమైన ప్రదర్శన కనబరచారు. పురుషుల 70 కేజీల విభాగంలో, Uzbekistanకు చెందిన Khavasbek Asadullaevపై దీపక్ 3-2 పోయింట్ల స్వల్ప తేడాతో  విజయం సాదించారు.

..........NSD

## DAY IPL

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్  04చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం

ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. నిన్న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన టోర్నమెంట్ రెండో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్.. కెప్టెన్ అజింక్యా రహానే (67 పరుగులు), అంగ్క్రిష్ రఘువంశీ (51 పరుగులు) రాణించడంతో 4 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్.. రోహిత్ శర్మ (78 పరుగులతో 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. మూడు వికెట్లు తీసిన ముంబై ఇండియన్స్ బౌలర్ శార్దూల్ ఠాకూర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. రెండు నెలల పాటు సాగే ఈ ఐపీఎల్ టోర్నమెంట్ మే 31వ తేదీ వరకు కొనసాగుతుంది.

.........NSD

**SANJIO::LAXMI EPP**

**30.03.2026**

**INDIA - LPG**

Oil Marketing Companies have constituted a three-member Committee at the Executive Director level to oversee and ensure rationalised and equitable distribution of commercial LPG across States. Minister of State for Petroleum and Natural Gas Suresh Gopi said this in a written reply to a question in the Rajya Sabha today. He said that the availability of imported LPG in the country has been impacted due to on-going geopolitical developments in West Asia. Mr Gopi said, India imports about 60 percent of its LPG consumption, out of which about 90 percent transits through the Strait of Hormuz. He said, the Government has undertaken a series of proactive measures to ensure stability in LPG supplies. These include prioritization of domestic LPG consumption, diversification of import sources, dynamic stock management and inter-regional allocation to address localized

shortages. The Minister said, the government has enhanced allocation of commercial LPG to States by an additional 20 per cent, taking the total allocation to 70% of the pre-crisis level.

**<>DIPENDRA/1713**

**FUR REV EVE. RS - CAPF BILL:**

**The Rajya Sabha today took up the Central Armed Police Forces (General Administration) Bill, 2026, for consideration and passing**. The bill aims to regulate the general rules governing the recruitment and conditions of service of Group A General Duty Officers and other officers in the Central Armed Police Forces. The Bill has provisions that 50 per cent of the total posts in the rank of Inspector General, and a minimum of 67 per cent of the posts in the rank of Additional Director General, and all posts in the rank of Special Director General and Director General shall be filled by Indian Police Service, IPS officers on deputation. Initiating the discussion, Mohammad Nadimul Haque of TMC opposed the legislation. He said, the Bill is not an administrative reform and it will bring in serious constitutional concern. He added that it will weaken the federal balance. Tiruchi Shiva of DMK said, the sovereignty of the nation depends on the CAPF and it is a matter of concern that over 50 thousand CAPF personnel have resigned in the past three years. He said, overloading work, stress, slow promotion, and no benefit to families are the reasons for it. AAP MP Sanjay Singh says that the Government is doing an injustice by bringing this Bill. He said, in the last 50 years, many committees gave reports in favour of CAPF personnel to give their rights. AIADMK's M Thambidurai stressed on the welfare of the CAPF personnel, including housing and healthcare. He suggested regular upskilling programmes and transparent and efficient transfer policies. Ram Gopal Yadav of Samajwadi Party raised concerns that many CAPF personnel have taken voluntary retirement due to not getting timely promotion. BJP's Sudhanshu Trivedi said the government has taken many initiatives for the welfare and modernisation of CAPF. He said government has worked with compassion to better lives of CAPF personnel. Digvijay Singh of Congress questioned the stagnancy in CRPF, and delay in promotion of Deputy Commandants. **The discussion remained inconclusive. Later the House was adjourned for the day to meet again on 1st April.**